www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

రాజ్యాంగ హక్కులపై దాడిని సహించం..
బహుజనుల ఐక్యతతోనే ప్రతిఘటన



3 లో..

వైభవంగా
కార్తీక పౌర్ణమి వేడుకలు



3 లో..

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 297, బుధవారం 25-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam



మూసీ నుంచి మెట్రో వరకు..

భాగ్యనగరానికి మహార్ధశ

సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు !

హైదరాబాద్, నవంబర్ 24:

హైదరాబాద్: మహానగర అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల పరిధిలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవం, రేడియల్ రోడ్లు, మిరాలం చెరువు అభివృద్ధి, ఆధునిక గోశాల, పిఆర్ టిఎస్ వంటి కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మహానగర అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల పరిధిలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవం, రేడియల్ రోడ్లు, మిరాలం చెరువు అభివృద్ధి, ఆధునిక గోశాల, పిఆర్ టిఎస్ వంటి కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

జనవరి 2027లో మూసీ పనులు ప్రారంభం

మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ఫేజ్-1 పనులను 2027 జనవరిలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ..మిగతా 2లో

తెలంగాణకు మరణశాసనం రాసింది మేం కాదు..

ఆనాటి కాంగ్రెస్ పాలకులే

మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్ 24:

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తేవడమే తప్పు అన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల కోసం సెక్షన్ 3 తేవడం తప్పా అని ప్రశ్నించారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడిందే బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. 30 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీ హయాంలో పాలమూరు జిల్లాలో 30 వేల ఎకరాలకే నీళ్లిచ్చారన్న హరీశ్ బీఆర్ఎస్ హయాంలో పాలమూరు జిల్లాలో 10 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్టు వివరించారు. నిన్న రేవంత్ రెడ్డి చెప్పిన జీవో నంబర్ తప్పని తెలిపారు. ఒంగోలు బ్రాంచ్ కెనాల్ అని ఉంటే నాగార్జున సాగర్ కెనాల్ అని చెప్పారన్నారు. సాగర్ నుంచే పల్నాడుకు నీళ్లు తీసుకుంటామని రేవంత్ రెడ్డి హయాంలో ఏపీ ఇచ్చిన జీవోలో ఉందని పేర్కొన్నారు.

సగం వాటా కావాలని ఉత్తరాలు రాశాం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ సాధించేందుకే రేవంత్‌కు మూడేళ్లు పట్టిందని విమర్శించిన హరీశ్ అధికారంలోకి వచ్చిన 42 రోజుల్లోనే తాము కృష్ణా జలాల పంపకంపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. 299 టీఎంసీలతో పాటు మరో 581 టీఎంసీలు కావాలని నాడు కేసీఆర్ కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. తెలంగాణకు మరణశాసనం రాసింది తాము కాదని, ఆనాటి కాంగ్రెస్ పాలకులేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో తీసుకున్న నిర్ణయాల వల్లే 512, 299 టీఎంసీల వాటాలు వచ్చాయని, అవి ఆ సంవత్సరానికి మాత్రమేనని స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. ఆనాడు సంతకం పెట్టింది ఆదిత్యానాథ్ దాస్ అని ఆయనే ఇప్పటి సీఎం సలహాదారని, కృష్ణా జలాల్లో కనీసం సగం వాటా కావాలని 30 వరకూ ఉత్తరాలు రాశామని వెల్లడించారు.

రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించిన హరీశ్‌రావు

టీఆర్ఎస్ పుట్టకముందు అసలు నీళ్ల గురించి ఎవరైనా మాట్లాడారా?, టీఆర్ఎస్ పుట్టక ముందు ఆంధ్రా నాయకుల ముందు కట్టుబానిసలుగా బతకలేదా?, కేసీఆర్ పోరాడుతున్నప్పుడు రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా ..మిగతా 2లో

ప్రపంచ పెట్టుబడులకు

తెలంగాణ వేదిక!

డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026

హైదరాబాద్, నవంబర్ 24:



తెలంగాణలోని పారిశ్రామిక, పెట్టుబడి అవకాశాలను జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు పరిచయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని ..మిగతా 2లో

నేటి నుండి నషా ముక్త్ భారత్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 24:



దేశ యువతను పెనుభూతంలా వేధిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతోంది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు హైదరాబాద్ నగరంలో రేపటి (నవంబర్ 25) నుంచి మూడు రోజుల 'నషా ముక్త భారత్' పాదయాత్ర నిర్వహించనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి వెల్లడించారు. 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త భారత్' పేరిట చేపట్టే ఈ యాత్ర రేపు అంబర్‌పేట్‌లో ప్రారంభమై, నవంబర్ 27న జూబ్లీహిల్స్‌లో ముగుస్తుంది. సుమారు 30 కిలోమీటర్ల మేర నగరంలోని ప్రముఖ కూడళ్ల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగనుంది



మహిళా కలెక్టర్‌కు వేధింపులు

తమిళనాడులో టీవీకే ఎమ్మెల్యే నిర్వాకం

ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

నేడో, రేపో అరెస్టు చేసే అవకాసం

సీఎం విజయ్ కు వరుస తలనొప్పులు

తమిళనాడు నవంబర్ 24 :

టీవీకేకి చెందిన ఓ ఎమ్మెల్యే తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారారు. చిన్న చిన్న విషయాలు అయితే సీఎం విజయ్ మందలించి వదిలేసేవారు. కానీ ఆయన ఏకంగా ఒక జిల్లా మహిళా కలెక్టర్‌నే వేధించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కావడంతో ఎలాగోలా సైలెంట్ చేద్దామని చూసినా విషయం రోజురోజుకూ పెద్దదైపోయింది. ఇప్పుడా కలెక్టర్ నేరుగా పోలీసులకు ..మిగతా 2లో



వైభవ్ సంచలనం..

52 బంతుల్లో డబుల్ సెంచరీ

సిక్సర్లతో మరో రికార్డు.. పలు రికార్డులు బద్దలు

న్యూఢిల్లీ, నవంబర్ 24:

క్రికెట్‌లో ఇప్పటికే తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. ఇప్పుడు ఏకంగా ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీలో యూఏఈ ఏ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 52 బంతుల్లోనే డబుల్ సెంచరీ సాధించి లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా ఈ ఘనత అందుకున్న ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. 53 బంతుల్లో 204 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌తో ఒకటి కాదు.. పలు రికార్డులను బద్దలు కొట్టాడు. దోహాలో జరిగిన ఈ మ్యాచ్‌లో యూఏఈ ఏ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. 250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ..మిగతా 2లో

శ్రీవారి భక్తులకు యాత్ర సురక్ష

సరికొత్త బీమా స్కీమ్ తెచ్చిన టీటీడీ

సహజ మరణానికి రూ. 2 లక్షల బీమా

ప్రమాదశావత్తు జరిగితే రూ. 10 లక్షల పరిహారం

భక్తుల భద్రత, కుటుంబాలకు భరోసా

తిరుమల దేవస్థానం, ఎల్ఐసీ సంయుక్త పథకం



తిరుమల, నవంబర్ 24 :

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత, వారి కుటుంబాల ఆర్థిక భరోసా కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రవేశపెట్టిన 'శ్రీవారి యాత్ర సురక్ష' పథకం సత్ఫలితాలను ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా భక్తుల కోసం తీసుకొచ్చిన ఈ వినూత్న బీమా పథకం కింద..... గత రెండు నెలల్లో తిరుమల యాత్రకు వచ్చి సహజంగా మరణించిన ఏడుగురు భక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారాన్ని అందజేశారు. మంగళవారం తిరుమలలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ సాధికారిక ..మిగతా 2లో



అక్కడ చలి.. ఇక్కడ వర్షాలు

కేరళ - కర్ణాటక తీరాల్లో తూర్పు గాలులు

దక్షిణాదిలో పలు రాష్ట్రాల్లో వర్షాలు

ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో చలి తవ్రత

భారత వాతావరణ శాఖ బులెటిన్

2

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Follow :
@bhadradrinews
బుధవారం
25 । నవంబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం,
భద్రాద్రి కొత్తగూడెం

వైభవ్ సంచలనం..

మొదటి పేజీ తరువాయి...

ఇండియా ఏకు వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే ఆరంభం ఇచ్చాడు. అభిషేక్ శర్మతో కలిసి తొలి వికెట్‌కు 68 పరుగులు జోడించాడు. అభిషేక్ 5 బంతుల్లో 12 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ప్రభ్‌సిమ్రన్ సింగ్ కూడా 4 బంతుల్లో 3 పరుగులకే వెనుదిరిగాడు. అయినా వైభవ్ ఏమాత్రం తగ్గలేదు. వరుసగా సిక్సర్లు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత 28 బంతుల్లో సెంచరీ, 40 బంతుల్లో 150 పరుగులు సాధించాడు. చివరకు 52 బంతుల్లోనే డబుల్ సెంచరీ మైలురాయిని అందుకున్నాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రికార్డు కూడా ఇప్పుడు వైభవ్ పేరు మీదకు వచ్చింది. గతంలో ఆస్ట్రేలియా బ్యాటర్ జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ 29 బంతుల్లో సెంచరీ చేసి ఈ రికార్డు సాధించాడు. 2023లో సౌత్ ఆస్ట్రేలియా తరఫున టాస్మానియాతో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనత అందుకున్నాడు. ఇప్పుడు వైభవ్ కేవలం 28 బంతుల్లోనే వంద పరుగులు పూర్తి చేసి ఆ రికార్డును అధిగమించాడు. భారత ఆటగాళ్లలోనూ ఈ ఘనత ప్రత్యేకం. గతంలో సకిబుల్ గని 32 బంతుల్లో సెంచరీ చేసి భారత రికార్డు సృష్టించగా.. వైభవ్ దాన్ని కూడా అధిగమించాడు.

సిక్సర్లతో మరో రికార్డు

వైభవ్ విధ్వంసం సెంచరీతో ఆగలేదు. కేవలం 40 బంతుల్లోనే 150 పరుగుల మార్కును చేరుకున్నాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగులు చేసిన రికార్డును కూడా తన పేరిట లిఖించుకున్నాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. అతను 64 బంతుల్లో 150 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ సిక్సర్లతోనూ కొత్త చరిత్ర సృష్టించాడు. అందుబాటులో ఉన్న మ్యాచ్ నివేదికల ప్రకారం అతని ఇన్నింగ్స్‌లో 27 సిక్సర్లు నమోదయ్యాయి. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచాడు. గతంలో డార్సీ షార్ట్ 23 సిక్సర్లతో ఈ రికార్డును కలిగి ఉన్నాడు. వైభవ్ సూర్యవంశీ 53 బంతుల్లో 204 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. అతని ఇన్నింగ్స్‌లో భారీ సిక్సర్లతో పాటు బౌండరీలు కూడా ఉన్నాయి. మరోవైపు రింకూ సింగ్ అతనికి సహకారం అందించాడు.

తెలంగాణకు మరణశాసనం రాసింది మేం కాదు..

ఆనాటి కాంగ్రెస్ పాలకులే

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారా?, ఉమ్మడి ఏపీలో సాగర్ కుడి కాల్వకు ఒక నీతి ఎడమ కాల్వకు మరో నీతి ఉండేది కదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. టీఆర్ఎస్ రాక ముందు జూరాలకు ఎక్కువగా ఆయకట్టే లేదని, టీఆర్ఎస్ ప్రశ్నించాకే కర్ణాటకకు ముంపు పరిహారం కట్టారని, అప్పుడే జూరాల ఆయకట్టు పెరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో ఆయకట్టు వచ్చింది అంటే బీఆర్ఎస్, కేసీఆర్ వల్లేనని వెల్లడించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక పాలమూరులో అదనంగా లక్ష ఎకరాలకైనా నీళ్లిచ్చారా అని నిలదీశారు.

ప్రపంచ పెట్టుబడులకు

తెలంగాణ వేదిక!

మొదటి పేజీ తరువాయి...

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరగనున్న సదస్సు ఏర్పాట్లను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలు, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి, తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికలపై అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచస్థాయిలో మరింత బలోపేతం చేయడంతోపాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం, తద్వారా యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ దిశగా గ్లోబల్ సమ్మిట్‌ను కీలక వేదికగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రత, పార్కింగ్, ఆతిథ్యం, రవాణా సౌకర్యాలు, కనెక్టివిటీ, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్, అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పెండింగ్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

మూసీ నుంచి మెట్రో వరకు..

భాగ్యనగరానికి మహార్దశ

మొదటి పేజీ తరువాయి...

9.20 కిలోమీటర్ల ప్రాంతాన్ని జోన్-1ఏగా, ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల ప్రాంతాన్ని జోన్-1బీగా విభజించి పనులు చేపట్టనున్నారు. పనుల విషయంలో వేగం పెంచి నిర్దిష్ట సమయంలో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని సీఎం సూచించారు.

మిరాలం చెరువుకు కొత్త రూపు

మిరాలం ట్యాంక్ అభివృద్ధి పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టును 2028 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. చెరువు అభివృద్ధితో పాటు ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన పూడికను తొలగించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రేడియల్ రోడ్ల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

హైదరాబాద్‌లో పిఆర్ టిఎస్ కు ప్రణాళికలు సిద్ధం!

నగరంలో పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ పిఆర్ టిఎస్ ఫేజ్-1కు సంబంధించిన టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. కూకట్‌పల్లి నుంచి రాయదుర్గ్ మీదుగా బయోడైవర్సిటీ వరకు ఒక అలైన్‌మెంట్‌ను, బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి సచివాలయం, బషీర్‌బాగ్ మీదుగా రాణిగంజ్ వరకు మరో అలైన్‌మెంట్‌ను ప్రతిపాదించారు. నెక్లెస్‌రోడ్, రాయదుర్గ్, పీపుల్స్ ప్లాజా ప్రాంతాల్లో డిపోల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

అక్కడ చలి.. ఇక్కడ వర్షాలు

కేరళ - కర్ణాటక తీరాల్లో తూర్పు గాలులు

దక్షిణాదిలో పలు రాష్ట్రాల్లో రవ్వాలు

ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో చలి తవ్రత

భారత వాతావరణ శాఖ బులెటిన్

న్యూఢిల్లీ, నవంబర్ 24:

బంగాళాఖాతంతో పాటు కేరళ-కర్ణాటక తీర ప్రాంతాల్లో తూర్పు గాలుల ద్రోణి చురుగ్గా కదులుతోంది. దీని ప్రభావంతో ఈ వారం దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజా బులెటిన్‌లో వెల్లడించింది. మరోవైపు ఉత్తర, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని, మధ్య, తూర్పు, వాయవ్య భారతంలో రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతాయని హెచ్చరించింది. తూర్పు గాలుల ద్రోణి ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాల్లో నవంబర్ 23 నుంచి 27 వరకు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కేరళ, మాహే ప్రాంతాల్లో నవంబర్ 24 నుంచి 27 వరకు భారీ వర్షాలు పడతాయని ఐఎండీ అంచనా వేసింది. నవంబర్ 24 నుంచి 26 వరకు తమిళనాడు, పుదుచ్చేరిలో, నవంబర్ 24 నుంచి 27 వరకు కేరళ, మాహేలో, నవంబర్ 25 నుంచి 28 వరకు లక్షద్వీప్‌లో విస్తారంగా జల్లులు కురుస్తాయి. తమిళనాడు, పుదుచ్చేరి, రాయలసీమ: నవంబర్ 27 వరకు అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40--50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి; గాలుల తీవ్రత ఒక్కోసారి గంటకు 60 కిలోమీటర్ల వరకు చేరుకుంటుంది. కేరళ, మాహే, లక్షద్వీప్, కోస్తాంధ్ర: నవంబర్ 27 వరకు గంటకు 30--40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయి; గరిష్టంగా గంటకు 50 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటాయి. ఈ వారం పశ్చిమ, మధ్య భారతదేశంలో పొడి వాతావరణమే కొనసాగినప్పటికీ, రాత్రిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోనున్నాయి. మధ్య భారతదేశంలో నవంబర్ 26 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 3 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గుతాయి. తూర్పు భారతదేశంలో నవంబర్ 27 వరకు 3--4 డిగ్రీలు, వాయవ్య భారతదేశంలో నవంబర్ 28 వరకు 2--3 డిగ్రీల సెల్సియస్ చొప్పున ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతాయని వాతావరణ సంస్థ తెలిపింది. పొగమంచు విషయానికొస్తే, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో నవంబర్ 25 వరకు అక్కడక్కడ దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో నవంబర్ 24, 25 తేదీల్లో, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో నవంబర్ 24న దట్టమైన పొగమంచు కురుస్తుంది. పొగమంచు కారణంగా విజిబిలిటీ తగ్గి విమానాలు, జాతీయ రహదారులు, రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగవచ్చని, ప్రజలకు శ్వాసకోశ ఇబ్బందులు, కళ్ల మంటలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. దేశ రాజధాని దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో నవంబర్ 26 వరకు ఆకాశం ప్రధానంగా నిర్మలంగా ఉంటుంది; అయితే ఉదయం వేళల్లో తేలికపాటి నుంచి మోస్తరు పొగమంచు కురుస్తుంది. నవంబర్ 25, 26 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు పొగమంచు ఏర్పడే అవకాశం ఉంది. మంగళవారం (నవంబర్ 24) దిల్లీలో ఆకాశం నిర్మలంగా ఉండి, ఉదయం పూట కొన్ని చోట్ల పొగమంచు కనిపిస్తుంది. పగటిపూట గరిష్ట ఉష్ణోగ్రతలు 24°C నుంచి 26°C మధ్య నమోదవుతాయి---ఇవి సాధారణం కంటే 1.6°C నుంచి 3.0°C తక్కువగా ఉంటాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలోనే 10°C నుంచి 12°C మధ్య స్థిరపడతాయి. మొత్తం మీద ఒకవైపు దక్షిణాదిన ఈదురుగాలులు, వర్షాల హెచ్చరికలు, మరోవైపు ఉత్తరాదిన చలి, పొగమంచు ప్రభావంతో దేశవ్యాప్తంగా వాతావరణం భిన్నంగా మారింది.

కార్తీక శోభతో కళకళలాడిన ఆలయాలు

శివాలయాలకు పోటెత్తిన భక్తజనం... కృష్ణా, తుంగభద్ర తీరాల్లో పుణ్యస్నానాలు

నదీ అగ్రహారంలో కిక్కిరిసిన పుష్కరఘాట్



తుంగభద్ర నదిలో దీపాలు వదులుతున్న దంపతులు



శ్రీజోగులాంబ అమ్మ వారి ఆలయానికి పోటెత్తిన భక్తులు



గద్వాలలో కృష్ణానదితీరాన దీపాలు వదులుతున్న భక్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24 (ప్రభాత ఉదయం)

కార్తీక పౌర్ణమి వేళ నడిగడ్డ ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.ఎటుచూసినా కార్తీక దీపాల కాంతులు.. ఆలయాల్లో శివనామస్మరణలు.. నదీ తీరాల్లో భక్తుల సందడి కనిపించింది. జోగులాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా మంగళవారం కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలు, పుణ్యక్షేత్రాలకు తరలివచ్చారు. కృష్ణా, తుంగభద్ర నదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి, కార్తీక దీపాలను నదుల్లో వదిలి భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.దీపాల వెలుగుల్లో నదీ తీరాలుకార్తీక మాసంలో దీపారాధనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండటంతో మహిళలు పెద్ద సంఖ్యలో నదీ తీరాలకు చేరుకున్నారు. అరటిదొన్నెల్లో దీపాలు వెలిగించి నదుల్లో వదిలారు. నదులపై తేలియాడుతున్న దీపాలు కనువిందు చేశాయి. అనంతరం సమీపంలోని ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

బీచుపల్లి.. అలంపూర్‌లో నదీ హారతులు

కృష్ణా, తుంగభద్ర నదీ తీర ప్రాంతాలైన బీచుపల్లి, అలంపూర్ పుణ్యక్షేత్రాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అర్చకుల ఆధ్వర్యంలో నదీ హారతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. దీపాల వెలుగులు,మంత్రోచ్ఛారణలు, భక్తుల శివనామస్మరణతో నదీ తీరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పుణ్యక్షేత్రాలు సందడిగా మారాయి.

కిక్కిరిసిన నదీ అగ్రహారం

గద్వాల పట్టణంలోని నదీ అగ్రహారం వద్ద కృష్ణానది పుష్కరఘాట్‌కు భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పుష్కరఘాట్‌లో రద్దీ నెలకొంది. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను నదిలో వదిలారు. అనంతరం సమీపంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నదిపై తేలియాడుతున్న దీపాల వెలుగులు చూపరులను ఆకట్టుకున్నాయి.ఆలయాలన్నీ భక్తులతో కిటకిట

జిల్లాలోని ప్రధాన శివాలయాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలు సైతం భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు ఉసిరి, తులసి చెట్ల వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక వ్రతాలు ఆచరించారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పూజలు, దీపారాధనలతో జిల్లా అంతటా కార్తీక పౌర్ణమి పండుగ ఆధ్యాత్మిక వైభవాన్ని చాటింది.



కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో

ఘనంగా అన్నదానం

ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి

పటాన్ చెరు, నవంబర్ 24:

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బొల్లారం డివిజన్‌లోని శ్రీ మల్లిఖార్జున స్వామి, పూరి జగన్నాథ్ ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పౌర్ణమి సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.అనంతరం వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పర్వదినాన ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రాజు నాయక్, వి.ప్రవీణ్ రెడ్డి, పద్మ, నవీన్, ఆకాష్, అరూప్, మోహన్, శివ, సురేష్, ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు యాత్ర సురక్ష

మొదటి పేజీ తరువాయి...

మండలి చైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సీఈవో, ఎండీ ఆర్. దొరైస్వామి కలిసి బాధిత కుటుంబ సభ్యులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు.

సహజ మరణానికి రూ.2 లక్షలు..

కార్యక్రమం అనంతరం టీటీడీ సాధికారిక మండలి చైర్మన్, ఈవో ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ పథకం వివరాలను వెల్లడించారు. "సెప్టెంబర్ 9వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభించాము. దేశానికే ఆదర్శంగా నిలిచేలా శ్రీవారి యాత్ర సురక్ష పథకాన్ని రూపొందించాము. ఈ పథకం కింద తిరుమల యాత్రలో సహజ మరణం పొందిన భక్తుడి కుటుంబానికి రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షల బీమా పరిహారం అందిస్తున్నాము. గత రెండు నెలల కాలంలో తిరుమలలో 17 మంది భక్తులు మరణించారు. వారిలో ఏడుగురి కుటుంబ సభ్యులకు ఈరోజు బీమా పరిహారం అందజేశాము. మిగిలిన కుటుంబాలకు కూడా ధృవపత్రాల పరిశీలన పూర్తి కాగానే త్వరలోనే పరిహారం అందిస్తాము" అని ముద్దాడ రవిచంద్ర స్పష్టం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.... ఈ పథకం రూపకల్పన వెనుక ఉన్న కృషిని వివరించారు. "ఒకటిన్నర సంవత్సరాల పాటు ఎంతో కష్టపడి దేశానికే ఆదర్శవంతంగా ఈ బీమా పథకాన్ని తీసుకొచ్చాము. టీటీడీ భక్తుల కోసం ప్రత్యేకంగా శ్రీవారి యాత్ర సురక్ష బీమా పథకాన్ని రూపొందించడంలో సహకరించిన ఎల్ఐసీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో భక్తులకు అందించే ఈ బీమా పరిహార మొత్తాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటాము," అని వెంకయ్య చౌదరి పేర్కొన్నారు.

మార్గదర్శకంగా టీటీడీ - దొరైస్వామి

ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సీఈవో, ఎండీ ఆర్. దొరైస్వామి మాట్లాడుతూ, భక్తులకు జీవిత బీమా కవరేజ్ అందించే విషయంలో టీటీడీ దేశంలోనే మార్గదర్శక సంస్థగా నిలిచిందని ప్రశంసించారు. "శ్రీవారి యాత్ర సురక్ష పథకం ద్వారా తిరుమల యాత్ర సమయంలో దురదృష్టవశాత్తు మరణించిన భక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నాము. మరణ ధృవీకరణ పత్రం, నామినీ బ్యాంకు వివరాలు అందిన వెంటనే ఏమాత్రం జాప్యం లేకుండా పరిహారం చెల్లించేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశాము. టీటీడీ అమలు చేస్తున్న ఈ పథకాన్ని చూసి, తాము కూడా తమ భక్తుల కోసం ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టేందుకు శబరిమలలోని ట్రావెన్‌కోర్ దేవస్థానం, జమ్మూలోని వైష్ణోదేవి ఆలయ అధికారులు మమ్మల్ని సంప్రదించారు," అని దొరైస్వామి వెల్లడించారు. పరిహారం అందుకున్న ఏడుగురు మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన టీటీడీ, ఎల్ఐసీ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా కలెక్టర్‌కు వేధింపులు

మొదటి పేజీ తరువాయి...

కూడా ఫిర్యాదు చేయడంతో అరెస్టు ఒక్కటే మిగిలింది. కళ్లకురిచి నియోజకవర్గ టీవీకే ఎమ్మెల్యే అరుల్ విఘ్నేష్ జిల్లా ఉన్నతాధికారి అయిన మహిళా కలెక్టర్ పట్ల అత్యంత అనుచితంగా ప్రవర్తించారు. ఈ ఘటనపై ఆ కలెక్టర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా... విజయ్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఎమ్మెల్యేకు వార్నింగ్ ఇచ్చారు. అయితే నిన్నమొన్నటివరకూ ఇది అంతా అంతర్గతంగా నడిచింది. కానీ ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. మద్రాస్ హైకోర్టులో విచారణ జరగగా, బాధితురాలు స్వయంగా ఫిర్యాదు చేస్తే తప్ప తాము జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు విచారణ జరిగిన కొన్ని గంటల్లోనే మధ్యాహ్నం బాధితురాలైన జిల్లా కలెక్టర్ స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. టీవీకే ఎమ్మెల్యే అరుల్ విఘ్నేష్ తన వస్త్రధారణపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని, అనుచితంగా ప్రవర్తించారని, అంతేకాకుండా తనకు అభ్యంతరకర మెసేజ్‌లు పంపించారని జిల్లా కలెక్టర్ తన ఫిర్యాదులో వెల్లడించారు. ఇప్పటి వరకు బాధిత కలెక్టర్ నుంచి ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు అందలేదని హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు ఇప్పుడు నేరుగా ఐఏఎస్ అధికారిణి ఫిర్యాదు చేయడంతో తప్పించుకునే మార్గం లేకుండా పోయింది. జాతీయ మహిళా కమిషన్ సైతం ఈ ఘటనను సుమోటోగా స్వీకరించింది. మహిళా అధికారిపై వేధింపులు, అనుచిత ప్రవర్తన కింద నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు మార్చే అవకాశం ఉండటంతో ఎమ్మెల్యే అరుల్ విఘ్నేష్‌కు అరెస్ట్ తప్పదా అన్న చర్చ సాగుతోంది. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ సైతం అధికార పార్టీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తుండటంతో ఇది రాజకీయంగా హైలైట్ అవుతోంది. పైగా హైకోర్టు పర్యవేక్షణ ఉండటంతో కఠిన చర్యలు తీసుకోక తప్పదనే పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికే కళ్లకురిచిలోని ఎమ్మెల్యే అరుల్ విఘ్నేష్ నివాసం వద్ద భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. టీవీకే ఎమ్మెల్యే అరుణ్ విఘ్నేష్ వ్యవహారంపై అన్నాడీఎంకే అధికార ప్రతినిధి కోవై సత్యన్ స్పందించారు. 'సీఎం విజయ్ స్వయంగా కలెక్టర్‌కు న్యాయం చేయడం లేదు.

భజన మందిర ఆలయంలో..

కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

– కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ కు ఘనంగా సత్కారం

కొత్తగూడెం, నవంబర్ 24(భద్రాద్రిన్యూస్) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 58వ డివిజన్‌లో గల భజన మందిర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ ఆలయాన్ని సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ గారు, మరియు మాజీ కౌన్సిలర్ వాస భారతీ గారు పేరు మీద ప్రత్యేక అర్చన నిర్వహించి, వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ మర్యాదలతో శాలువా కప్పి ఆయనను ఘనంగా సత్కరించారు. సన్మాన అనంతరం కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ మాట్లాడుతూ “అయ్యగారు నిత్యం పూజించే ఆ భగవంతుని ఆశీస్సులతో పాటు, నన్ను ఆదరిస్తున్న నా ప్రజల ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో బాగుండాలి, అందులో నేను ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అని ఆకాంక్షించారు. తనను ఆలయానికి సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించినందుకు ఆలయ అర్చకులకు, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా తమ 58వ డివిజన్ ప్రజలకు, తోటి కార్పొరేటర్లకు కొత్తగూడెం పట్టణ ప్రజలందరికీ పేరుపేరునా కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



చర్చిలకు ఆర్థిక సహాయాన్ని పెంచాలి

- రూ.30 వేల సాయం అభినందనీయం..
చర్చిల సంఖ్యకు అనుగుణంగా 50 వేలకు పెంచి అందరికీ వర్తింపజేయాలి
పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు

ఖమ్మం రూరల్ , నవంబర్ 24 (భద్రాద్రి న్యూస్):
క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలకు రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని టీసీసీ సీనాడ్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ఖమ్మం జిల్లా క్రైస్తవ నాయకుడు పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు అన్నారు. మంగళవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, సహాయం అందించే విషయంలో మరింత విస్తృతంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి జిల్లాలో వేల సంఖ్యలో చర్చిలు ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లాలోని 125 చర్చిలకు మాత్రమే ఆర్థిక సహాయం పరిమితం చేయడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలోనూ చర్చిలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని 25 చర్చలకు మాత్రమే ఇచ్చేలా నిర్ణయించే విషయాన్ని పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాది కనీసం ఒక్కో జిల్లాలో వెయ్యి చర్చిలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం అందిస్తున్న రూ.30 వేలతో చర్చిలకు రంగులు వేయించడం, లైటింగ్ ఏర్పాటు చేయడం వంటి పనులు పూర్తి చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని పేర్కొన్నారు. అందువల్ల ఆర్థిక సహాయాన్ని రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రంలోని వేలాది చర్చిలకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబు కోరారు.



నిరుపేద కుటుంబం నుండి న్యాయవాదిగా

కోదాడ నవంబర్ 24(భద్రాద్రి న్యూస్):
పట్టుదల, కృషి ఉంటే పేదరికం ఉన్నత శిఖరాలకు అడ్డుకాదని బాలాజీ నగర్‌కు చెందిన బర్మావత్ నరేందర్ నాయక్ నిరూపించారు. దివంగత బాలాజీ, సోనాబాయి దంపతుల కుమారుడైన నరేందర్ నాయక్, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో మంగళవారం అధికారికంగా న్యాయవాదిగా నమోదయ్యారు. కష్టాల నుండి ఉన్నత చదువుల వరకు: నిరుపేద కుటుంబంలో జన్మించిన నరేందర్ నాయక్, తన అన్న రవీందర్ నాయక్, అక్క శైలజల ప్రోత్సాహంతో చదువును కొనసాగించారు. విద్యాభ్యాసం కోసం బాలాజీ నగర్‌లో ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేసే యువకుడిగా పనిచేస్తూనే, మరోవైపు మాలోత్ సైదా నాయక్ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిగా సేవలందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బీఏ పట్టాతో పాటు, బీఈడీ, ఆర్థిక శాస్త్రంలో ఎంఏ, గ్రంథాలయ విజ్ఞాన శాస్త్ర పట్టా వంటి పలు ఉన్నత విద్యార్హతలను



సాధించారు. కేశవ్ మెమోరియల్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్ర పట్టా పూర్తి చేసి, తాజాగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ద్వారా అధికారికంగా న్యాయవాదిగా గుర్తింపు పొందారు.

వార్తాపత్రిక సబ్‌స్క్రిప్షన్



తమ కుటుంబ చరిత్రలోనే తొలి న్యాయవాదిగా నరేందర్ నాయక్ ఈ స్థాయికి చేరుకోవడం పట్ల ఆయన మిత్రులు, బాలాజీ నగర్ వాసులు అపారమైన ఆనందం, గర్వం వ్యక్తం చేశారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మిత్రులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

రాజ్యాంగ హక్కులపై దాడిని సహించం..

బహుజనుల ఐక్యతతోనే ప్రతిఘటన

- రాజ్యాంగ పరిరక్షణకు బీఎస్పీ సమరశంఖం.. చర్లలో 26న భారీ సదస్సుకు సన్నాహాలు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఒక్కతాటిపైకి రావాలి..
- సామాజిక న్యాయం కోసం గళమెత్తాలి: బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్ధార్థ పూలే

చర్ల, నవంబర్ 24 (భద్రాద్రి న్యూస్):
భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం బహుజన సమాజం ఇకనైనా మేల్కొనాలని, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్ధార్థ పూలే పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే మౌలిక విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని స్పష్టం చేశారు. కేవలం రాజ్యాంగ దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించుకోవడమే కాకుండా, రాజ్యాంగ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రైస్తవ మైనారిటీ, ముస్లిం మైనారిటీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.



రాజ్యాంగమే బహుజనుల బలం.. అంబేద్కర్ ఆశయాలే మనకు మార్గం
మంగళవారం చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు పాయల మోహన్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్ధార్థ పూలే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవప్రదమైన జీవనం, సామాజిక న్యాయం కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో రూపొందించిన రాజ్యాంగం అణగారిన వర్గాలకు ఆత్మగౌరవంతో జీవించే హక్కును కల్పించిందన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలన్నదే రాజ్యాంగ ప్రధాన ఉద్దేశమని వివరించారు. అలాంటి మహోన్నత రాజ్యాంగం అందించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ముఖ్యంగా బహుజన సమాజం తమ హక్కులు, చట్టాల పట్ల చైతన్యవంతం కావాలని అన్నారు.

విడివిడిగా ఉంటే బలహీనత.. ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలంటే ఐక్యత ఎంతో అవసరమని యాసం సిద్ధార్థ పూలే పేర్కొన్నారు. బహుజనుల ఐక్యతే సామాజిక మార్పుకు పునాది కావాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ రాజ్యాంగ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న చర్లలో జరిగే రాజ్యాంగ దినోత్సవ సదస్సు కేవలం ఒక సమావేశంగా మిగిలిపోకూడదని, బహుజన సమాజంలో కొత్త చైతన్యాన్ని తీసుకొచ్చే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కులు, అంబేద్కర్ ఆశయాల సాధన వంటి కీలక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

సామాజిక న్యాయం కోరుకునే ప్రతి ఒక్కరికీ ఆహ్వానం
బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గౌరవించే ప్రతి ఒక్కరూ, సమానత్వం కోసం పోరాడే ప్రతి ఒక్కరూ ఈ సదస్సులో భాగస్వాములు కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బహుజనులు, ప్రజాస్వామికవాదులు, సామాజిక న్యాయం కోరుకునే ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను తెలుసుకోవడం, వాటిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు రాజ్యాంగ విలువలను అందించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలని నాయకులు పేర్కొన్నారు. బహుజనుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన ఆయుధమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు చెన్నం మోహన్ రావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీసంపల్లి నరసింహారావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా పాండురంగ భజన మందిరంలో ప్రత్యేక పూజలు





కొత్తగూడెం ,నవంబర్ 24 (భద్రాద్రిన్యూస్): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని పాండురంగ భజన మందిరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా, 56వ డివిజన్ మాజీ వార్డు కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ--సుందర్ రాజ్ దంపతులు (సీనియర్ కాంగ్రెస్ నాయకులు), ఆలయ ఈఓ సులోచన గారు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

గుడిబండ దగ్గర లారీ, బైక్ ఢీ.. ఏడో తరగతి విద్యార్థి దుర్మరణం

కోదాడ, నవంబర్ 25(భద్రాద్రి న్యూస్):
కోదాడ మండలం అడ్లూరు, గుడిబండ గ్రామాల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడో తరగతి విద్యార్థి మృతి చెందాడు. బైక్‌పై ఇద్దరు ప్రయాణిస్తుండగా ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వివరాల్లోకి వెళితే... పాత గుడిబండ గ్రామానికి చెందిన షేక్ లతీఫ్, ముత్తుమలి దంపతుల కుమారుడు షేక్ నాగుల్ మీరా (14) గుడిబండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఇవాళ పాఠశాలకు సెలవు కావడంతో నాగుల్ మీరా తన స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై తొగర్రాయి వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో కోదాడ నుంచి మేళ్లచెరువు వైపు వెళ్తున్న లారీ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగుల్ మీరా అక్కడికక్కడే స్వర్గస్తులయ్యాడు. బైక్‌పై ఉన్న రెండో వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న కోదాడ రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కోదాడ రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెలవు రోజు సరదాగా బయటకు వెళ్లిన కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో పాత గుడిబండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



కోదాడలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు



కోదాడ, నవంబర్ 24(భద్రాద్రి న్యూస్):
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం కోదాడ పట్టణంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. పట్టణంలోని ఆలయాలన్నీ తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దేవాలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి మహిళలు అధిక సంఖ్యలో చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పట్టణంలోని అన్ని శివాలయాలు, ఇతర ప్రముఖ ఆలయాలు ‘ఓం నమః శివాయ’ అంటూ శివనామస్మరణతో మారుమోగాయి. భక్తులు స్వామివారికి పంచామృత అభిషేకాలు, బిల్వార్చనలు జరిపారు. వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణాలన్నీ దీపాల కాంతులతో శోభాయమానంగా వెలిగిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు



www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
బుధవారం
25 । నవంబర్ । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

పట్టుదలతో చదివి న్యాయవాదిగా ఎదిగిన ముప్పూరి నిహారిక



పెద్దమందడి,నవంబర్24
పట్టుదల, కష్టపడే తత్వం, చదువుపై ఆసక్తి ఉంటే అనుకున్నలక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపించారు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన ముప్పూరి సురేష్, అరుణ దంపతుల కుమార్తె ముప్పూరి నిహారిక. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఆమె కష్టపడి చదివి న్యాయవాదిగా ఎదిగి తన గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చారు.నిహారిక హైదరాబాద్ హైకోర్టులో అడ్వకేట్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో తన పేరును నమోదు చేసుకుని వనపర్తి కోర్టులో న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టారు.చదువుకునే సమయంలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ, లక్ష్యంపై దృష్టి సారించి న్యాయవిద్యను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ ప్రయాణంలో తల్లిదండ్రులు ముప్పూరి సురేష్, అరుణ అందించిన ప్రోత్సాహంతో పాటు ఆమె బాబాయ్, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పురుషోత్తం అందించిన ప్రోత్సాహం, మార్గదర్శనం కూడా నిహారిక విజయానికి తోడ్పడ్డాయి. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారంతోనే న్యాయవాదిగా తన లక్ష్యాన్ని చేరుకోగలిగానని నిహారిక సంతోషం వ్యక్తం చేశారు.మణిగిల్ల గ్రామానికి చెందిన యువతి న్యాయవాదిగా ఎదిగి వనపర్తి కోర్టులో బాధ్యతలు చేపట్టడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమె సాధించిన విజయాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. నిహారిక విజయం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులకు స్ఫూర్తిగా నిలుస్తూ, పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చనే సందేశాన్ని ఇస్తోంది.

వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శిబిరం

- **అర్హులైన వారందరికీ అవసరమైన పరికరాల పంపిణీకి ప్రత్యేక శిబిరం**
- **వంగర గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్**



భీమదేవరపల్లి, నవంబర్ 24
భీమదేవరపల్లి మండలంలోని అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు సహాయ పరికరాలు అందించేందుకు ఈ నెల 27వ తేదీన శుక్రవారం ముల్కనూరులోని శ్రీ సాయి గార్డెన్స్‌లో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు వంగర గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ తెలిపారు.
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ శిబిరంలో అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా సహాయ పరికరాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.
వృద్ధాప్యం, వైకల్యం కారణంగా రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, వారు ఇతరులపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కావున భీమదేవరపల్లి మండలంలోని అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన పత్రాలతో శిబిరానికి హాజరుకావాలని సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత సిబ్బంది సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

టీపీసీసీ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఆదిత్య రెడ్డి



వనపర్తి,నవంబర్24
: తెలంగాణ రాష్ట్రానికి నూతన ఇన్‌చార్జిగా నియమితులైన బి.ఎం. సందీప్ జీ నాయకత్వంలో నిర్వహించిన టీపీసీసీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ సమావేశంలో రాష్ట్ర ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపిసి) అధ్యక్షులు, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐపీసీ సంస్థాగత బలోపేతం, రాష్ట్రవ్యాప్తంగా సంస్థ విస్తరణ, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ప్రొఫెషనల్స్ భాగస్వామ్యం, యువతకు రాజకీయాల్లో అవకాశాల కల్పన వంటి కీలక అంశాలపై చర్చించారు.వివిధ వృత్తులకు చెందిన నిపుణులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ, వారి నైపుణ్యాలు, ఆలోచనలు, అనుభవాలను ప్రజాసేవకు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఏఐపీసీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై డాక్టర్ ఆదిత్య రెడ్డి తన అభిప్రాయాలను వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐపీసీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడానికి, రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవేపై ఎగ్జిట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి లారీని ఢీకొన్న కారు, కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తల మృతి
- మృతులు హైదరాబాదుకు చెందిన కోట కిషోర్ రెడ్డి, అతని సతీమణి లావణ్య, కుమారుడు ప్రణీత్







వైరా, నవంబర్ 24, (భద్రాద్రి న్యూస్) : వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవేపై ఎగ్జిట్ సమీపంలో మంగళవారం ముందు వెళ్తున్న లారీని అదుపుతప్పి కారు ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు మృతి చెందారు. కారు డ్రైవింగ్ చేస్తున్న కుమారుడు ప్రణీత్ కి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్కు చెందిన కోట కిషోర్ రెడ్డి అతని సతీమణి లావణ్య, కుమారుడు ప్రణీత్ కలిసి కారులో ఏపీ లోని తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకొని తిరిగి ప్రయాణంలో హైదరాబాదు వెళుతుండగా వైరా మండలం సోమవారం గ్రామ ఎగ్జిట్ సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనకనుంచి అతివేగంగా వారి ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కోట కిషోర్ రెడ్డి లావణ్య దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు, కారు డ్రైవింగ్ చేస్తున్న కుమారుడు ప్రణీత్ కి తీవ్ర గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై వైరా పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ కుమారుడు ప్రణీత్ ను అంబులెన్స్ లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో చనిపోయిన దంపతుల మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టంకు తరలించారు. ప్రమాద సంఘటనపై వైరా ఎస్సైట్ల పీట్ల ప్రవీణ్ కుమార్ కేస్ నమోదు చేశారు.

వరంగల్ పశ్చిమలో రాజకీయ దుమారం.. బీఆర్ఎస్ మెరుపు ధర్నా!





- **నాయిని క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం.. పోలీసుల స్వల్ప లాఠీచార్జి**
- **సవాళ్లు.. ప్రతిసవాళ్లతో వేడెక్కిన రాజకీయం.. బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం**
- **ప్రతిఆందోళనకు కాంగ్రెస్ శ్రేణుల సన్నద్ధత?**

హనుమకొండ, నవంబర్ 24
: సవాళ్లు.. ప్రతిసవాళ్లు.. నిరసనలు.. ప్రతినిరసనలతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మధ్య సాగుతున్న రాజకీయ విమర్శలు ఇప్పుడు వీధి పోరాటాలకు దారితీశాయి. సోమవారం ఇరువురు నేతలు పరస్పరం విసురుకున్న సవాళ్ల నేపథ్యంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే నాయిని క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించడం ఉద్రిక్తతకు కారణమైంది. క్యాంపు కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసనకు దిగడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళనకారులను అదుపు చేసే క్రమంలో స్వల్ప లాఠీచార్జి జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

కేటీఆర్ పోటీపై నాయిని సవాల్.. వినయ్ భాస్కర్ ప్రతిసవాల్

ఈ వివాదానికి సోమవారం జరిగిన రాజకీయ సవాళ్లే ప్రధాన కారణంగా నిలిచాయి. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సవాల్ విసరగా, మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఘాటుగా స్పందించారు. నాయినికి దమ్ముంటే తన పదవికి రాజీనామా చేయాలని, ఉప ఎన్నికలో తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.



దీనిపై స్పందించిన నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఐదు గంటలకు హనుమకొండ చౌరస్తాకు రావాలని వినయ్ భాస్కర్‌కు ప్రతిసవాల్ విసిరారు. గత పదేళ్లలో వినయ్ భాస్కర్ చేపట్టిన అభివృద్ధి పనులు, తన హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. దీంతో ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరి, ఇరు పార్టీల కార్యకర్తల మధ్య రాజకీయ వేడి పెరిగింది.

క్యాంపు కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ బైఠాయింపు

సోమవారం నేతల మధ్య జరిగిన సవాళ్లకు నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సమీపంలోనే ఉన్న బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యాలయం ఎదుట బైఠాయించారు. నాయిని రాజేందర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని, విసిరిన సవాళ్లపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఆందోళనకారులు క్యాంపు కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించినట్లు సమాచారం. దీంతో కొంతసేపు క్యాంపు కార్యాలయం పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ప్రతిఆందోళనకు కాంగ్రెస్ శ్రేణుల సన్నద్ధత?

బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళనతో రాజకీయ వివాదం మరో మలుపు తిరిగింది. బీఆర్ఎస్ నిరసనకు ప్రతిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కూడా ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే వరంగల్ పశ్చిమలో ఇరు పార్టీల మధ్య రాజకీయ పోరు మరింత బహిరంగంగా మారే అవకాశం ఉంది.
ఇప్పటికే అభివృద్ధి పనులు, రాజకీయ ప్రాతినిధ్యం, నాయకుల పనితీరుపై పరస్పర విమర్శలు చేసుకుంటున్న ఇరు పార్టీల నేతలు ఇప్పుడు నిరసనలు, ప్రతినిరసనల బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చ జరగాల్సిన రాజకీయ వేదికలు నిరసనలకు కేంద్రాలుగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
మొత్తంగా నాయిని రాజేందర్‌రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్ మధ్య మొదలైన సవాళ్ల పర్వం బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. రానున్న రోజుల్లో ఇరు పార్టీలు ఎలాంటి కార్యాచరణ చేపడతాయి? బహిరంగ చర్చకు నేతలు ముందుకొస్తారా? లేక నిరసనలు, ప్రతినిరసనలతో రాజకీయ వేడి కొనసాగుతుందా? అన్నది వరంగల్ పశ్చిమ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో వైభవంగా ఆకాశ దీపోత్సవం

- **కార్తీక పౌర్ణమి సందర్భంగా ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపం.. కోనేటి వద్ద దీపారాధన**

భీమదేవరపల్లి,నవంబర్ 24
దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక దీపారాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రదోష వేళలో స్వామివారి ధ్వజస్తంభం వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో ఆకాశ దీపాన్ని ఏర్పాటు చేయగా, కోనేటి వద్ద ప్రత్యేక దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దీపాలలో నూనె పోసి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.
ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి పి. కిషన్ రావు, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

